# నేడే పోలింగ్

- నకిరేకల్ నియోజకవర్గంలో 2.50,547 మంది ఓటర్లు
- పోలింగ్‌కు సర్వంసిద్ధం
- ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు ఓటింగ్
- సమస్యాత్మక కేంద్రాలపై స్పెషల్ ఫోకస్
- పోలింగ్ స్టేషన్లకు తరలిన సిబ్బంది, సామగ్రి



నకిరేకల్: ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

కట్టంగూర్, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికలకు ప్రచార పర్వం ముగియడంతో గురువారం పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో 305 పోలింగ్ బూత్‌లలో 2.50,547మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన పంపిణీ(డీఆర్‌సీ) కేంద్రంలో సిబ్బందికి ఈవీఎంలతో పాటు ఎన్నికల సామగ్రి పంపిణీ చేశారు. వాటిని ఆయా పోలింగ్ కేంద్రాలకు బస్సులు ద్వారా తరలించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం, బీఎస్పీ అభ్యర్థులతో పాటు మరో 20 మంది స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 23 మంది రంగంలో ఉన్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం మధ్య పోటీ ఉంటుంది. నియోజకవర్గ వ్యాప్తంగా 381ఈవీఎంలు, 763 బ్యాలెట్ యూనిట్లు, 427 వీవీ ప్యాట్లు, 29 రూట్లు, 29 ఆర్టీసీ బస్సులు, 22 మినీ వ్యాన్లు, 33 తుఫాన్ వాహనాలను ఏర్పాటు చేశారు. 700 మంది ఏపీఓలు, 700 మంది ఓపీఓలు, 700 ఓపీఓలు, 35 మంది సెక్టార్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలను అందుబాటులో ఉంచారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- కేతేపల్లి : మండలంలో మొత్తం 16 గ్రామ పంచాయతీల పరిధిలో 35 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 30,470 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 15,508 మంది మహిళా ఓటర్లు కాగా, 14,962 మంది పురుష ఓటర్లు ఉన్నారు.ఎన్నికల నిర్వహణకు అవరమైన సామగ్రి ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, ఇతర సామగ్రితో సిబ్బంది బుధవారం సా యంత్రం కేంద్రాలకు చేరుకున్నారు.మండల మొ త్తం 4 మంది సెక్టారు అధికారులు, సుమారు 140 మంది ఎన్నికల సిబ్బంది, 60 మంది పోలీసులు ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్నారు. సిబ్బందికి, పోలీసులకు అవసరమైన భోజన వసతులు, తాగునీటి వసతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి తెలిపారు.
- రామన్నపేట : మండలంలో మొత్తం 44,183 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 22, 342మంది పురుషులు, 21841మంది స్త్రీలు ఉన్నారు. 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 250 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 34 పోలింగ్ కేంద్రాన్ని మోడల్ పోలింగ్ కేంద్రంగా తీర్చిదిద్దారు. ఓటర్లను ఆకర్షించే విధంగా స్వాగత తోరణం, గ్రీన్ కార్పెట్‌లను ఏర్పాటు చేసి బెలూన్లతో అలకరించారు.
- కట్టంగూర్ : మండలంలోని 22 గ్రామాల్లో 40పోలింగ్ కేంద్రాల్లో 36, 642 మంది ఓటర్లు తమ ఓటు హక్కు ను నియోగించుకోనున్నారు. బుధవారం నకిరేకల్‌లో పంపిణీ ఈవీఎంలతో పాటు ఎన్నికల సామాగ్రిని తీసుకొని సిబ్బంది కేంద్రాలకు చేరుకున్నారు. వ్యాప్తంగా 40 మంది ఏపీవోలు, 40 మంది ఓపీఓలు, 5 గురు సెక్టార్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు స్థానిక పోలీసుల బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## ప్రత్యేక బందోబస్త్

చిట్యాల : మండలంలోని మొత్తం 52 పోలిం గ్ కేంద్రాలకు సీఐ, ఇద్దరు ఎస్ఐలతోపాటు కానిస్టేబుళ్లు, కేంద్ర బలగాలు కలిపి దాదాపు 120 మంది సిబ్బంది అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పర్యవేక్షించనున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు. మండలంలోని గుండ్రాంపల్లి, వెలిమినేడు, తాళ్లవెల్లెంల, నేరడ, పేరెపల్లి, చిట్యాల, వట్టిమర్తిలను సున్నితమైన గ్రామాలుగా గుర్తించినట్లు ఎస్ఐ వివరించారు.



రామన్నపేటలో మోడల్ పోలింగ్ కేంద్రం



రామన్నపేటకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది

# మీకు ఓటర్ స్లిప్ అందలేదా.! ఇలా పొందండి

- ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- హెల్ప్ లైన్ యాప్ నుంచి పొందవచ్చు
- టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చు
- మొబైల్ ఎస్ఎంఎస్ ద్వారా వివరాలు

నీలగిరి నవంబర్ 29: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ స్లిప్‌లు పంపిణీ పూర్తి చేసింది. బూత్ లెవెల్ అధికారులు(బీఎల్ఓ) ప్రతి ఇంటికీ వెళ్లి స్లిప్‌లను అందజేశారు. చాలా మంది స్థానికంగా ఉండకపోవడం, ఇండ్లు ఖాళీ చేయడం, ఉద్యోగాల రీత్యా వేరే ప్రాంతాలకు వెళ్లడం, ఇతర కారణాలతో ఓటర్ స్లిప్‌లు అందక పోవడంతో ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటర్ స్లిప్‌లు సంబంధించి బీఎల్ఓ మొబైల్ నంబర్ తెలిస్తే ఫోన్ చేసి వారి నుంచి పొందే అవకాశం ఉంది.

అందకపోతే ఏం చేయాలి...

ఓటర్ స్లిప్‌లు ఎన్నికల సిబ్బంది నుంచి అందకపోతే ఆన్‌లైన్ ద్వారా మొబైల్ యాప్ ద్వారా ఎస్ఎంఎస్ ద్వారా పొందడానికి ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది. ఫిజికల్ లేదా డిజిటల్ స్లిప్ లేకపోయినా నేరుగా పోలింగ్ బూత్‌కి వెళ్లి చెక్ చేసుకోవచ్చు. అదే పోలింగ్ కేంద్రంలో పేరు ఉంటే గుర్తింపు కార్డును చూపి ఓటు వేయవచ్చు. లేదంటే ఈ పద్ధతిలో ఓటర్ స్లిప్‌ను లేదా వివరాలు పొందే వెసులుబాటు ఉంది.

### ఒక్క మెసేజ్ తో....

ఓటర్ గుర్తింపు కార్డు నంబర్‌ను టైప్ చేసి 1950 లేదా 9211728082 నంబర్‌కు ఎస్ఎంఎస్ పంపితే వివరాలు వస్తాయి. అన్‌లైన్‌లో అయితే www.ceo.telangana.nic.in వెబ్ సైట్‌లో సెర్చ్ యువర్ నేమ్ అసెంబ్లీ ఓటర్ సర్వీస్ పోర్టల్ లేదా మెనూ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డు లేదా మొబైల్ నంబర్ లేదా పేరును ఇవ్వడం ద్వారా ఏ నంబర్ పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయవచ్చు. అంతేకాకు డిజిటల్ స్లిప్ ను కూడా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది. www.electoral search.eci.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఇవే వివరాలను పొందుపరిచి డిజిటల్ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఇలా కూడా పొందవచ్చు..

www.voters.eci.gov.in వెబ్‌సైట్‌లో సెర్చ్ ఇన్ ఎలక్ట్రోరల్ రోల్ అనే ఆప్షన్‌ను సెలెక్ట్ చేసి వ్యక్తుల వివరాలను పొందుపర్చడం ద్వారా కూడా తెలుసుకోవచ్చు. www.ceo.telangana.nic.in అనే వైబ్‌సైట్లో ఆఫీసర్స్ డీటెయిల్స్– బూత్ లెవెల్ ఆఫీసర్ డిటెయిల్స్ అనే ఆప్షన్ ద్వారా జిల్లా, నియోజకవర్గం అక్కడి పోలింగ్ కేంద్రాల వారిగా బీఎల్‌ఓల ఫోన్ నంబర్ తెలుసుకొని వారికి ఫోన్ చేసి బూత్ నంబర్ వివరాలను పొందవచ్చు. లేదా www.ecotserm2.telangana.gov.in/TS_ERO DETAILS/ BLO_Details.aspx అనే వెబ్‌సైట్ ద్వారా కూడా జిల్లా, నియోజకవర్గం వివరాలను పొందుపర్చి బీఎల్‌ఓల ఫోన్ నంబర్లు తెలుసుకోవచ్చు.

### టోల్ ఫ్రీ నంబర్ ద్వారా...

కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో 24 గంటలు పని చేసే హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1950 కి ఫోన్ చేసి ఓటర్ల వివరాలను లేదా ఓటల్ గుర్తింపు కార్డు నంబర్‌ను తెలియజేయడం ద్వారా పోలింగ్ కేంద్రం బూతు లెవెల్ నంబర్ అధికారి(బీఎల్ఓ) నంబర్ తదితరులు పొందవచ్చు.

### మెయిల్ ద్వారా...

ఎన్నికల సంఘానికి మెయిల్(complainst@eci.gov.in) ద్వారా కూడా మన గ్రీవెన్స్ (ఫిర్యాదు)ను ఇచ్చి పోలింగ్ బూత్ వివరాలను తిరిగి మెయిల్ ద్వారానే పొందవచ్చు.

### మెబైల్ యాప్‌తో..

ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఐఓఎస్ వినియోగదారులు యాప్ స్టోర్ నుంచి ఓటర్ హెల్ప్ లైన్ యాప్ అనే ఆప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలను ఇవ్వడం ద్వారా ఏ నెంబర్ పోలింగ్ బూత్ లో ఓటు వేయవచ్చు తెలుసుకోవచ్చు.

## ఓటర్లు పాటించాల్సి నిబంధనలు

నీలగిరి, నవంబర్ 29 : శాసన సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఓటర్లు, సాధారణ ప్రజలు కచ్చితంగా పాటించాల్సిన నిబంధనలు

- ఓటర్లు ఓటు వేయడానికి ఓటర్ గుర్తింపు కార్డు లేదా బీఎల్ఓ ఇచ్చిన ఫొటో స్లిప్ తీసుకుని పోలింగ్‌బూత్‌కు వెళ్లి ఓటేయవచ్చు.
- ఓటు వేయడానికి ఓటర్ గుర్తింపు కార్డు లేదా ఫొటో స్లిప్ లేకపోతే ఇతర గుర్తింపు కార్డులు (ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్, ఈజేఎస్ జాబ్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఎంప్లాయ్ ఐడీ)తో ఓటు వేయవచ్చు.
- ప్రతి పోలింగ్‌బూత్‌లో ఓటర్ సహాయ కేంద్రం ఏర్పాటు చేసినందున ఓటర్ క్రమ సంఖ్య తెలుసుకుంటే వారు క్రమసంఖ్యను తెలియజేస్తారు.
- గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకుని కేంద్రానికి వెళ్లి ఓటేయవచ్చు.
- పోలింగ్‌బూత్‌లో ఓటు వేయడానికి వెళ్లేప్పుడు మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్స్, సైపెన్స్, కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లవద్దు.
- ఈవీఎంలో ఓటేసే విధానాన్ని పోలింగ్‌బూత్‌లో ప్రకటించిన ఓటర్ గైడ్‌పై చూసుకుని ఓటేయాలి.
- ఈవీఎంలో ఓటు వేసే ముందు మీ బటన్‌ను సున్నితంగా నొక్కాలి.

# ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవాలి

- సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ కేశవులు

నల్లగొండ రూరల్, నవంబర్ 29 : ప్రతి ఒక్కరూ ఓటు వేసి వంద శాతం ఓటింగ్ నమోదు చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. జిల్లా కేంద్ర ంలోని స్థానిక సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ,ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ప్రలోభలకు లొంగకుండా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకోని మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. సమావేశంలో కమిటీ సభ్యులు యాట మల్లయ్య, మేకల శ్రీహరి, సింగారపు మల్లయ్య, సదాలక్ష్మి, దుబ్బ కొండమ్మ, కట్ట శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మరబోయిన కేశవులు పక్కన కమిటీ సభ్యులు

## భక్తిశ్రద్ధలతో ఉర్సు

భువనగిరి అర్బన్, నవంబర్ 29 : పట్టణంలోని జామెలా బాహర్ దర్గాలో బుధవారం ఉర్సు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిరా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ కొలను ప్రవీణ్‌రెడ్డి పాల్గొని ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో సామ రాజేందర్‌రెడ్డి, భానుచందర్‌రెడ్డి, ఉదయ్ చందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ పెద్ద లు మహ్మామద్ మజర్ పాషా, ఆసిఫ్, అవన్, ఆరిఫ్, అక్రమ్, అబ్దుల్లా, ముజకీర్, సమీర్, హబీబ్, రిజ్వాన్ పాల్గొన్నారు.



జామేలా బాహర్ దర్గాలో పూజలు చేస్తున్న భక్తులు

## ఓట్ల కోసం పల్లెలకు క్యూ

చౌటుప్పల్, నవంబర్ 29 :రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు ప్రజలు ప్రయాణమయ్యారు. దాంతో చౌటుప్పల్ 65వ జాతీయ రహదారిపై బుధవారం వాహనాలు బారులు తీరాయి. హైవే కిక్కిరిసి పోయి ంది. పట్టణకేంద్రంలో ఈ రద్దీ మరింత పెరిగింది. బస్టాండ్, తంగడపల్లి, నాగారం క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు దాటేందుకు ప్రయాణికులు, వాహనాదారులు కొద్దిసేపు ఇబ్బందులు పడ్డారు.



చౌటుప్పల్‌లో వాహనాల బారులు